క్లుప్తంగా

నోట్ బుక్స్ పంపిణీ



మంగళగిరి: చినకాకాని షారోన్ అనాథాశ్రమం లోని బాలలకు నోట్‌బుక్స్‌ను శనివారం పంపిణీ చేశారు. నిడమర్రుకు చెందిన మండెపూడి పురుషోత్తం జ్ఞాపకార్థం ఆయన కొడుకు ఒంగోలు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు నోట్‌బుక్స్‌తో పాటు పెన్నులు, పెన్సిళ్లు, మిఠాయిలు అందజేశారు. అలాగే గుంటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మువ్వ రామకృష్ణ, తాడికొండ ఈవోపీఆర్డీ సాయిలీల తమ కుమార్తె మౌన్విత పుట్టిన రోజు సందర్భంగా ఇక్కడ అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు డీజీ నాయక్, సంధ్యారాణి ఉన్నారు.

మానసిక ఒత్తిడిని జయించాలి



ఫిరంగిపురం: ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడిని జయించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ జేవియర్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫార్మసీ విద్యార్థులకు మానసిక వికాసం, ఒత్తిడిని జయించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ దాస్.జీవన్ మణిబాబు, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ మేరీ, కార్స్ జాయింట్ డైరెక్టర్ కె.పుష్పలత, బాల బాట డిప్యూటీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు, ఆర్‌సీజేసీ ప్రిన్సిపల్ ఎండీ సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

వరిగడ్డి వామి దగ్ధం



తాడేపల్లి రూరల్ : ఉండవల్లి లిఫ్ట్ ఇరిగేషన్ సమీపంలోని పంట పొలాల్లో ఏర్పాటు చేసిన వరిగడ్డి వాము శనివారం తగలబడింది. సేకరించిన వివరాల ప్రకారం.. ఉండవల్లికి చెందిన మడసాని వెంకట సుబ్బారావు పోషణ నిమిత్తం రెండు రోజుల క్రితం నాలుగు ఎకరాల వరిగడ్డిని కొనుగోలు చేసి, వాము వేశాడు. ఉండవల్లి లిఫ్ట్ ఇరిగేషన్ వైపు వెళ్లే వ్యక్తులు సిగరెట్ పడవేయడంతో వాము తగలబడినట్లు స్థానికులు భావిస్తున్నారు. సుమారు రూ.75 వేల వరకు నష్టం జరిగిందని మడసాని వెంకట సుబ్బారావు వాపోయాడు. మంగళగిరి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.

నవమికి చలువ పందిళ్లు



ఫిరంగిపురం: శ్రీరామనవమిని పురస్కరించుకొని పలు గ్రామాల్లో చలువ పందిళ్లు ఆలయాల వద్ద వేస్తున్నారు. ఫిరంగిపురం, తక్కెళ్లపాడు, వేములూరిపాడు, రేపూడి, పొనుగుపాడు శ్రీరాముని ఆలయాల వద్ద తాటి ఆకులతో పందిళ్లు వేశారు. నవమి సందర్భంగా ఆదివారం ఉదయం స్వామివారికి శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు.

న్యాయస్థానాల తీర్పులను ప్రభుత్వం అమలు చేయాలి

తాడేపల్లి రూరల్: న్యాయ స్థానాలు గతంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు అనుకూలంగా ఇచ్చిన తీర్పులను ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. శనివారం బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని ఆయన యూనియన్ నాయకులతో కలసి ప్రారంభించారు. కార్మికులకు మద్దతు తెలియజేసి మాట్లాడుతూ కార్మికులు 123 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నారని, కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. యాజమాన్యం, కార్మికులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమాంబీ, హగ్గయ్య, సుబ్బారావు, గురవయ్య, ఆశీర్వాదం, బి.అంకయ్య, శివకుమారి, రమణ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

హిజ్రాలకు కౌన్సెలింగ్

మంగళగిరి టౌన్ : మంగళగిరి పట్టణంలో హిజ్రాల వసూళ్ల వేధింపులపై పోలీసులు దృష్టి పెట్టారు. ముఖ్యంగా వీధి వ్యాపారులను హిజ్రాలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని వ్యాపారులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో శనివారం మంగళగిరి సీఐ వినోద్‌కుమార్ పట్టణంలో ఉన్న హిజ్రాలను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. దుకాణాలు, శుభకార్యాలు జరిగే ప్రాంతాలకు వెళ్లి ప్రజల్ని బెదిరించవద్దని సూచించారు. ఎవరైనా ఇష్టపూర్వకంగా ఇస్తే డబ్బులు తీసుకోవాలని, బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దని హెచ్చరించారు. అనంతరం వారిని మంగళగిరి తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

దరఖాస్తులు ఫుల్.. కనెక్షన్లు నిల్

- వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు రైతుల పాట్లు
- నియోజకవర్గంలో 531 దరఖాస్తుల పెండింగ్
- నెలల తరబడి ఎదురు చూస్తున్న రైతులు
- పంటలు ఎండుతున్నాయని ఆందోళన

మంగళగిరి: వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే జొన్న పంట కోతలకు మొదలు కాగా.. మొక్కజొన్న పంట కోతలకు సిద్ధమైంది. క్షేత్ర స్థాయిలో అధికారులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికి నెలల తరబడి రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్న పరిస్థితి నెలకొంది. నూతన కనెక్షన్లు ఇస్తే విద్యుత్ వినియోగం పెరుగుతుందనుకున్నారో ఏమో అధికారులు.. ఆరు నెలలుగా నూతన కనెక్షన్‌లు ఇవ్వడం ఆపేశారు. పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగలు లాగడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో సకాలంలో నీరు పెట్టలేక పంటలు ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేరుకుపోతున్న దరఖాస్తులు

నియోజకవర్గంలో విద్యుత్ కనెక్షన్ల కోసం 389 దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి తోటు మరో 142 నూతన దరఖాస్తులు వచ్చాయి. ఏప్రిల్ నెలాఖరుకు పొలాలు ఖాళీ అవుతాయి. ఇక మే, జూన్ రెండు నెలల సమయం మాత్రమే ఉంటుంది. ఈ సమయాన్నే విద్యుత్ అధికారులు వినియోగించుకుని నూతన కనెక్షన్‌లు అందించాలి. మంగళగిరి నియోజకవర్గంలో దుగ్గిరాల మండలంలో అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి. రైతులు నగదు చెల్లించగానే అధికారులు ఆన్‌లైన్ చేస్తున్నారు. వర్క్ ఆర్డర్ వచ్చిన అనంతరం సబ్సిడీ మీద కనెక్షన్‌లు ఇవ్వాలి. రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని



పేరుకులపూడి పొలాల వద్ద నూతన కనెక్షన్ల కోసం తెచ్చిన స్తంభాలు

ప్రభుత్వం భరించి వాటితో స్టోర్ నుంచి విద్యుత్ నియంత్రికలు, కండక్టర్లు, తీగలు తదితర సామగ్రి కొనుగోలు చేస్తారు. ఇప్పటికే స్తంభాలు తోలామని, పొలాల్లో త్వరలోనే విద్యుత్ కనెక్షన్లు ఇస్తామని అధికారులు చెబుతున్నారు. దుగ్గిరాల ఏఈ వసంతరావు దీనిపై స్పందిస్తూ.. సాధారణంగా 3, 5 హెచ్‌పీ ఉన్న మోటార్లను రైతులు వినియోగిస్తున్నారు. ఒక్కొక్క హెచ్‌పీకి కిలోవాట్ లెక్కన రూ.1000 వరకు నగదు చెల్లించాలి. సెక్యూరిటీగా ఒక్కొక్క హెచ్‌పీకి రూ.40 చెల్లించాలి. మొక్కజొన్న కోతల అనంతరం కొద్దికాలం వేరే పంట వేయకుండా వదిలేస్తే విద్యుత్ కనెక్షన్‌లు ఇచ్చేందుకు సులభతరమవుతుంది.



పొలాల్లో పాతిన విద్యుత్ స్తంభాలు

కనకదుర్గ వారధిపై ప్రమాదం

తాడేపల్లి రూరల్ : కృష్ణానది కనకదుర్గ వారధిపై శనివారం తెల్లవారుజామున జరిగిన ఘటనలో ప్రమాదం తప్పింది. సేకరించిన వివరాల ప్రకారం .. గుంటూరు నుంచి విజయవాడ వెళ్తున్న బొలెరో వాహనానికి టైర్ పంక్చర్ కావడంతో వారధి 16వ పిల్లర్ వద్ద టైరు మార్చుకుంటున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఆ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బొలెరో వాహనం ఒక్కసారిగా రిటైనింగ్ వాల్‌కు ఢీకొట్టడంతో వాల్ పూర్తిగా ధ్వంసమైంది. ఫుల్‌రెస్ట్‌పై బొలెరో వాహనం ఆగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి హాని జరగలేదు. ఇంకొంచెం వేగంగా గుద్ది ఉంటే బొలెరో వాహనం కృష్ణానదిలో పడి ఉండేదని పోలీసులు భావించారు. వారధి నుంచి కుంచనపల్లి వరకు సుమారు 3 కిలోమీటర్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. జాతీయ రహదారి భద్రతా సిబ్బంది, తాడేపల్లి ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, బోల్తాపడిన వాహనాన్ని క్రేన్ సాయంతో తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



బోల్తాపడిన వాహనాన్ని క్రేన్ సాయంతో తరలిస్తున్న పోలీసులు

ఆప్కాస్‌ని కొనసాగించాలి

మంగళగిరి: నగర పరిధిలోని యర్రబాలెంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులు ఆప్కాస్‌ను కొనసాగించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఆప్కాస్‌ను కొనసాగించి తమకు ఉద్యోగ బద్రత కల్పించాలని ఆందోళన చేపట్టారు. ఆప్కాస్‌ను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తే కార్మికుల కష్టాన్ని దోచుకోవడంతో వేతనాలు సరిగా ఇవ్వరన్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా కార్మికులకు మజ్జిగ, టోపీలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు ఎం.రవి, యూనియన్ నాయకులు టి.ఆదిలక్ష్మి, కే.కోటేశ్వరి, ఎం.పార్వతీ, ఎస్ దివ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.



దళితజన బాంధవుడు బాబూ జగ్జీవన్‌రామ్

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డీవీఆర్, ఎమ్మెల్సీ మురుగుడు
- ఘనంగా మాజీ ఉప ప్రధాని జయంతి కార్యక్రమాలు

మంగళగిరి: దళిత జన బాంధవుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పేర్కొన్నారు. జాతీయ రహదారి వెంట ఉన్న పార్టీ కార్యాలయంలో శనివారం జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి దొంతిరెడ్డి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పోరాడి, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధికి పోరాటం చేసిన యోధుడు జగ్జీవన్‌రామ్ అని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, జిల్లా ఆక్టివిటి కార్యదర్శి మల్లవరపు సుధారాణి, దివ్యాంగ విభాగ అధ్యక్షుడు బొక్కా అగస్టీన్, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల పట్టణ, రూరల్ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాలస్వామిరెడ్డి, ఆకురాతి రాజేష్, అమరా నాగయ్య, నాలి వెంకటకృష్ణ, తాడిబోయిన శివగోపయ్య, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లపు సుబ్బారావు, కట్టెపోగు భూషణం, నాయకులు వడ్డేశ్వరపు రజనీకాంత్, సంకె సునీత, దర్శి విజయశ్రీ, గుంటి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

దుగ్గిరాల: మండలంలోని రేవేంద్రపాడులో సర్పంచ్ పలుకూరి మేరిమ్మ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు. వైస్ సర్పంచ్ షేక్ బాజీ, పి.స్వామియేలు, ఎం.రత్నం, ఎం.రవి కుమార్, డి.సాంబశివ రావు, జి.బాబు రావు, కె.రామారావు పాల్గొన్నారు. టీడీపీ మండల కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు మాజీ వి.ఝాన్సీరాణి, వెనిగళ్ల కృష్ణ ప్రసాద్, కె.శ్రీఅనిత, డి.చంటి, వాసు, దాసు, పి. కరుణాకర్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ ఆధ్వర్యంలో పేద్దెటి యోహోను, గౌరవ సలహాదారు షేక్.సుభాని, ఎం.రాజేష్, నాగరాజు, వేంకటేశ్వర్లు, నరసింహారావు, సాంబశివరావు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

దుగ్గిరాల: మండల కేంద్రంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నేతలు నివాళులర్పించారు. పులివర్తి నతానియేలు, ఎ.జయరావు, సంపత్ కుమార్, పి.శ్రీకాంత్ తదితరులున్నారు.

దుగ్గిరాల: మండల కేంద్రంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నేతలు నివాళులర్పించారు. పులివర్తి నతానియేలు, ఎ.జయరావు, సంపత్ కుమార్, పి.శ్రీకాంత్ తదితరులున్నారు.

తాడికొండ: వైఎస్సార్ సీపీ తాడికొండ నాయకులు గుంటూరులోని పార్టీ కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు విభాగాల నాయకులు వంశీకృష్ణ, దాసరి రాజు, వెంకటరెడ్డి, దానం వినోద్, అబ్బాస్, షేక్ మిర్జావలి, పి.అప్పారావు, నాయుడు నాగేశ్వరరావు, గుంటి రఘువరన్ పాల్గొన్నారు. తాడికొండలో సర్పంచ్ తోకల సరోజని, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి జగ్జీవన్ రామ్‌చిత్రపటానికి నివాళులర్పించారు. తుళ్లూరు మండలంలోని పెదపరిమి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ దావులూరి పోతురాజు, జి.సాంబశివరావు, నాగలింగం, సురేష్, పాపయ్య, పెద కోటేశ్వరరావు, చిన కోటేశ్వరరావు, రామారావు, కార్తీక్, అభిషేక్ పాల్గొన్నారు.

మంగళగిరి టౌన్ /తాడేపల్లి రూరల్ : మంగళగిరి, తాడేపల్లిలో టీడీపీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్ : వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాల సోమిరెడ్డి పట్టణ పరిధిలోని సాయిబాబా గుడివద్ద ఉన్న జగ్జీవన్ రావ్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళుర్పించారు. రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, మేక వెంకట్రామిరెడ్డి, కొలుసు మోహన్ యాదవ్, మేడ వెంకటేశ్వరరావు, సురేంద్ర, చిలుకోటి శ్రీనివాస్, బత్తుల దాసు, బాలసాని అనిల్, రొడ్డ ఎలీషా, భూపతి కిషోర్, ఉప్పు శ్రీను, గుత్తి అశోక్ పాల్గొన్నారు.

ఫిరంగిపురం: జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ మండలకేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, కె.చిన్నప్పరెడ్డి, బి.అంజిరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, పెరికల చిన్నా, చేవూరి రామమోహన్‌రెడ్డి, టి.డేవిడ్, ఆర్. రంజన్‌బాబు, హేమలతారెడ్డి, సాల్మన్, షేక్. మస్తాన్‌వలి, కర్ణ పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: తహసీల్దార్ డి. సీతారామయ్య తాడేపల్లిలోని కార్యాలయంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ రిజ్వాన, సర్వేయర్ రవితేజ, ఆర్‌ఐ కె. వేదాంతరావు, సిబ్బంది పాల్గొన్నారు. తాడేపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఎండీ రోణంకి కూర్మనాథ్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈడీ నాగరాజు, ఏవో దీపక్, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరి టౌన్: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్‌బాషా ఎంటీఎంసీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మంగళగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలోని బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు లంక శివరామప్రసాద్, ప్రధాన కార్యదర్శి కురగంటి రమేష్, కోశాధికారి తోట నరసింహారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

– రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, కుమ్మర క్రాంతి కుమార్, పారేపల్లి మహేష్, బాబాజి పాల్గొన్నారు.

– పలు దళిత సంఘాలు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

మంగళగిరి టౌన్ : సీపీఎం నాయకులు నగర పరిధిలోని బస్టాండ్ వద్ద ఉన్న జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పార్టీ పట్టణ కమిటీ కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు చంగయ్య, పట్టణ కార్యదర్శి జవహర్ లాల్, రాఘవులు, బాలకృష్ణ పాల్గొన్నారు.

మంగళగిరి: పెదవడ్లపూడి సెంటర్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చందు, నాయకులు మాదల రమేష్, శివరామయ్య, పి. ఏసుప్రసాద్, సందీప్, సుధాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.



బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సమన్వయకర్త దొంతిరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు



తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి నాయకుల నివాళి



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ మేరిమ్మ



తాడేపల్లి తహసీల్దార్ సీతారామయ్య, సిబ్బంది నివాళి



విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ నివాళి



కమిషనర్ అలీమ్‌బాషా నివాళి



జెడ్పీటీసీ కత్తి రేణమ్మ, శివరామిరెడ్డి నివాళి



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సీపీఎం నాయకుల నివాళి



జగ్జీవన్‌రాం చిత్రపటానికి బీసీ సంఘం నేతల నివాళి



మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చందు నివాళి

మద్యం విక్రేత అరెస్ట్

ఫిరంగిపురం: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన మండలంలోని మేరికపూడిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు శుక్రవారం సాయంత్రం మేరికపూడిగ్రామ సెంటర్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్న డి. వెంకటసుబ్బారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 30 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొన్నారు. కేసున మోదు చేసినట్లు సీఐ బి.రవీంద్రబాబు తెలిపారు.

పసుపు మద్దతు ధర రూ.15 వేలు ప్రకటించాలి

తాడేపల్లి రూరల్: పసుపు క్వింటా మద్దతు ధర రూ.15 వేలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లిలో పసుపు కల్లాలను సంఘం నాయకులతో కలసి శనివారం ఆయన పరిశీలించారు. తాడేపల్లి, దుగ్గిరాల, కొల్లూరు, కొల్లిపర మండలాల్లో ఉన్న పసుపు పంట కల్లాలో అకాల వర్షాలకు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. దుగ్గిరాల పసుపు యార్డులో పసుపు ధర పతనమై పసుపు క్వింటా రూ.9 వేలకే కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం తాడేపల్లి మండలాధ్యక్షుడు మోదుగుల శ్రీనివాస రెడ్డి, దొంతిరెడ్డి వెంకట రెడ్డి, రైతులు బుర్రముక్కు శివారెడ్డి, బుర్రముక్కు రామిరెడ్డి, గణేష‌బాబు, మానుపాటి బాబు, మున్నంగి సోమేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



అకాల వర్షం కారణంగా తడిసిన పసుపు పంటను పరిశీలిస్తున్న జొన్న శివశంకరరావు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

మంగళగిరి టౌన్: వేసవిలో దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రంఏర్పాటు చేయడం అభినందనీయమని మంగళగిరి పట్టణ ఎస్‌ఐ రవీంద్ర నాయక్ అన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని ఆటో నగర్‌లో శనివారం మోటర్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌ఐ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, సెక్రటరి పఠాన్ రియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



నేడు భారీ అన్నదానం

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థల పరిధిలోని మహానాడు 22వ రోడ్డులో శ్రీరామ నవమి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గోగుల శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, భక్తులు వేలాదిగా తరలిరావాలని పేర్కొన్నారు.

ఇంటికి చేరిన శ్రీవర్షిణి

మంగళగిరి: అఘోరితో ఇల్లు వదిలిన వెళ్లిన.. శ్రీవర్షిణి అనే యువతి ఎట్టకేలకు మంగళగిరిలో తన ఇంటికి చేరింది. అఘోరితో కలిసి గుజరాత్ చేరుకోగా వెతికిపట్టుకున్న కుటుంబ సభ్యులు గుజరాత్ పోలీసుల సహకారంతో శ్రీవర్షిణితో శనివారం ఇంటికి చేరుకున్నారు.